
అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి


బతుకమ్మ చీరలు తీసుకున్న మహిళలతో మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి


హరిపురి కాలనీలో రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి సబితాఇంద్రారెడ్డి

# ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి

- ఒకే రోజు మీర్‌పేట కార్పొరేషన్‌లో రూ.52.60కోట్లతో అభివృద్ధి పనులు
- రాష్ట్రంలో అన్ని వర్గాలకు సమ న్యాయం
- దేశంలో ఎక్కడా లేని విధంగా పథకాల అమలు
- బీఆర్ఎస్ మూడోసారి అధికారంలోకి రావడం ఖాయం : మంత్రి సబితా ఇంద్రారెడ్డి

బడంగ్‌పేట, అక్టోబర్ 7: మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్‌ను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తున్నామని విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్‌లో శనివారం సాయంత్రం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఒకే రోజు రూ.52.60 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. వేల కోట్లతో అభివృద్ధి పనులను శరవేగంగా చేపడుతున్నట్లు పేర్కొన్నారు. కార్పొరేషన్ల పరిధిలో ముంపు సమస్యను అధిగమించడానికి రూ.110కోట్లతో నాలాలు అభివృద్ధి చేసినట్లు పేర్కొన్నారు. రూ.210కోట్లతో మిషన్ భగీరథ పైపులైన్ల పనుల, రిజర్వాయర్లు ఏర్పాటు చేసి ప్రతి ఇంటి స్వచ్ఛమైన తాగునీరు అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని తెలిపారు. నియోజకవర్గంలో ఉన్న 11 గొలుసు కట్టు చెరువులను రూ.40కోట్లుతో సుందరీకరణ చేపట్టినట్లు తెలియజేశారు. మురుగు నీరు చెరువుల్లోకి పోకుండా రూ.23కోట్లతో ప్రత్యేక ట్రంక్‌లైన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తెలంగాణలో అమలవుతున్న పథకాలు అన్ని రాష్ట్రాల్లో కావాలని ఆయా రాష్ట్రాల ప్రజలు అడుగుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ దుర్గా దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, కార్పొరేటర్లు, అధికారులు, కో–ఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

### అన్ని కులాలకు అండగా ప్రభుత్వం

కందుకూరు, అక్టోబర్ 7 : అన్ని కులాల వారికి బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. కొత్తగూడ గ్రామానికి చెందిన వంశరాజ, ముదిరాజ్ కులస్తులు శనివారం మాజీ మార్కెట్ యార్డు డైరెక్టర్ సామ ప్రకాశ్‌రెడ్డి ఆధ్వర్యంలో మంత్రిని కలిసి పెద్దమ్మ దేవాలయం, కమ్యూనిటీ హాల్‌కు స్థలం కేటాయించి.. నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల సోషల్ మీడియా కన్వీనర్ బొక్క దీక్షిత్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రాయిచెట్టు యాదయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్టల యాదయ్య, బుగ్గరాములు, బండారు కృష్ణ ,రవీందర్, అంజయ్య పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టే పథకాల్లో మానవీయ, సామాజిక కోణం కనిపిస్తుంది

ఆర్కేపురం, అక్టోబర్ 7 : సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టే పథకాల్లో మానవీయ, సామాజిక కోణం కనిపిస్తుందని మంత్రి సబితాఇంద్రారెడ్డి తెలిపారు. శనివారం సరూర్‌నగర్ తాసీల్దార్ కార్యాలయంలో ఆర్కేపురం, సరూర్‌నగర్ డివిజన్లకు సంబంధించిన 44 కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులతో పాటు బతుకమ్మ చీరలు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. బాల్య వివాహాలు జరగకూడదనే ఉద్దేశంతో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని, ఎలాంటి అవకతవలకు చోటు ఇవ్వకుండా నేరుగా లబ్ధిదారులకు అందుతున్నాయని చెప్పారు. ఈ ఐదేండ్ల సమయంలో నియోజకవర్గంలో 15,000 కుటుంబాలకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు అందజేశామని తెలిపారు. అనునిత్యం ప్రజా సంక్షేమానికి పాటుపడుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు మరోసారి ఆశీర్వదించాలని కోరారు. తాసీల్దార్ కృష్ణ, ఆర్కేపురం కార్పొరేటర్ రాధాధీరజ్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ పారుపల్లి అనితాదయాకర్ రెడ్డి, నియోజకవర్గ యూత్‌వింగ్ మాజీ అధ్యక్షుడు లోకసాని కొండల్‌రెడ్డి, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బేర బాలకిషన్, సరూర్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు బోయిని మహేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రేటర్ హైదరాబాద్ విశ్వనగరంగా మారుతుంది

ఆర్కేపురం, అక్టోబర్ 7 : సీఎం కేసీఆర్ నేతృత్వంలో మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవతో గ్రేటర్ హైదరాబాద్ నగరం విశ్వనగరంగా మారుతుందని విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి తెలిపారు. శనివారం రాత్రి ఆర్కేపురం డివిజన్ ఎన్టీఆర్‌నగర్ ఫేజ్–1 పయనీర్ స్కూల్‌లైన్‌లో రూ.73లక్షలతో వాటర్ పైపులైన్ పనులు, ఎన్టీఆర్‌నగర్ దర్గా వద్ద రూ.78లక్షలతో వాటర్ లైన్ పనులకు, ఫేజ్–3 బూడిద గడ్డ దగ్గర రూ.78లక్షలతో వాటర్ పైపులైన్ పనులకు, జనప్రియ గార్డెన్ నుంచి హరిపురి కాలనీ పార్కు వరకు రూ.46లక్షలతో రోడ్డు పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 9 ఏండ్ల కిందట ఎల్బీనగర్ ప్రాంతం ఎట్లుండెనో, ఇప్పుడు ఎలా మారిందో చూస్తేనే నగరం అభివృద్ధి తెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఆర్కేపురం డివిజన్ పెండ్యాల నాగేశ్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ, బీఆర్ఎస్ శ్రేణులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.


అకాన్‌పల్లిలో మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ ముక్కెర యాదయ్య


కొత్తగూడలో బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న ప్రకాశ్‌రెడ్డి, దీక్షిత్‌రెడ్డి

## బీఆర్ఎస్‌తోనే పండుగలకు గుర్తింపు..

మహేశ్వరం, అక్టోబర్ 7: బీఆర్ఎస్‌తోనే పండుగలకు గుర్తింపు లభిస్తుందని అకాన్‌పల్లి గ్రామ సర్పంచ్ ముక్కెర యాదయ్య తెలిపారు. శనివారం అకాన్‌పల్లి గ్రామంలో మహిళలకు సీఎం కేసీఆర్ అందజేస్తున్న సర్కారు సారెను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదింటి ఆడపడుచులకు సీఎం కేసీఆర్ పెద్ద దిక్కుగా నిలుస్తున్నారని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వాలు పండుగలు, పబ్బాలను పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో సబ్బండ వర్గాల ప్రజలకు తగిన గుర్తింపు లభిస్తుందని తెలిపారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో మూడోసారి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మహేశ్వరం నియోజకవర్గంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి గెలుపునకు తిరుగు లేదని పేర్కొన్నారు.

## ఆడబిడ్డల సంక్షేమానికి ప్రభుత్వం కృషి..

కందుకూరు, అక్టోబర్ 7 : ఆడబిడ్డల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సామ ప్రకాశ్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా మండల కన్వీనర్ బొక్క దీక్షిత్‌రెడ్డి తెలిపారు. బతుకమ్మ చీరలను శనివారం జైత్వారం, నేదునూరు, దాసర్లపల్లి, సాయిరెడ్డిగూడ, పులిమామిడి, దన్నారం, చిప్పలపల్లి, బాచుపల్లి, రాచులూరు, లేమూరు, సరస్వతిగూడ, తిమ్మాపూరు, బేగంపేట్, మీర్‌ఖాన్‌పేట్, తదితర గ్రామాల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాయిచెట్టు యాదయ్య, పిట్టల యాదయ్య, బుగ్గరాములు, పంచాయతీ కార్యదర్శి శివగౌడ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎర్రబైరు సదాలక్ష్మీ పుల్లారెడ్డి, కాసుల రామ కృష్ణారెడ్డి, పొలెమోని బాలమణి అశోక్, మహేశ్, జ్యోతి శేఖర్ గుప్తా, అనితా శ్రీనివాస్, శ్రీదేవి శేఖర్, యాలాల శ్రీనివాస్, శ్రీనివాసచారి, పరంజ్యోతి, రాము పాల్గొన్నారు.



## నూతన నియామకం

సరూర్‌నగర్ మండల ఆర్యవైశ్య మహాసభ మీడియా కమిటీ చైర్మన్‌గా నియమితులైన శ్రీకాకొల్ల రాజు గుప్తాకు నియామక పత్రం అందజేస్తున్న రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు తాడేపల్లి వెంకటేశం గుప్తా, సరూర్‌నగర్ మండల అధ్యక్షుడు పద్మారాముగుప్తా.

– ఆర్కేపురం, అక్టోబర్ 7

## ముదిరాజ్‌ల బహిరంగ సభను విజయవంతం చేయాలి


ముదిరాజ్‌ల ఆత్మగౌరవ బహిరంగ సభ కరపత్రాలు పంపిణీ చేస్తున్న బండారి శ్రీనివాస్, వెంకటేశ్వర్ కుమార్, తదితరులు

ఆర్కేపురం, అక్టోబర్ 7 : నేడు పరేడ్ మైదానంలో నిర్వహించనున్న ముదిరాజ్‌ల ఆత్మగౌరవ బహిరంగ సభను విజయవంతం చేయాలని గ్రేటర్ హైదరాబాద్ ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షుడు బండారి శ్రీనివాస్ ముదిరాజ్ కోరారు. పరేడ్ మైదానంలో నిర్వహించే ముదిరాజ్‌ల ఆత్మగౌరవ బహిరంగ సభ కరపత్రాలను శనివారం ఆర్కేపురం డివిజన్ ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు బొబ్బిళ్ల వెంకటేశ్వర్ కుమార్ ఆధ్వర్యంలో ఆవిష్కరించి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బండారు శ్రీనివాస్ ముదిరాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహేశ్వరం, ఎల్బీనగర్ నియోజకవర్గాల ముదిరాజ్ కులబంధువులు భారీ సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిరికొండ ఎల్లం, వెంకటేశ్, గంగబోయిన వెంకటేశ్, ధివిటి వెంకటేశ్, బండారి మల్లేశ్, పులకరం శ్రీనయ్య, వెంకన్న, శ్రీను, రవీంద్ర, శ్రీశైలం, ఆంజనేయులు, విజయ్, సురేశ్ పాల్గొన్నారు.

## సౌభాగ్యనగర్ కాలనీ నూతన కమిటీ ఎన్నిక


నందకిశోర్ కుమార్, అధ్యక్షుడు

వనస్థలిపురం, అక్టోబర్ 7: బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ సౌభాగ్యనగర్ కాలనీ నూతన కమిటీని శనివారం కాలనీలో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎన్.నందకిశోర్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఆదిశేషు, ఉపాధ్యక్షుడిగా ఆంజనేయులు గౌడ్, సంయుక్త కార్యదర్శులుగా సురేశ్, లక్ష్మణ్, సాంస్కృతిక కార్యదర్శిగా అశోక్‌కుమార్, కోశాధికారిగా శంకర్ నాయక్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షకార్యదర్శులు మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామన్నారు. తమను ఎన్నుకున్న సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

## ట్రైబల్ డిక్లరేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న గిరిజన శక్తి రాష్ట్ర కోఆర్డినేటర్ నందు నాయక్

ఆర్కేపురం, అక్టోబర్ 7 : గిరిజన శక్తి ఆధ్వర్యంలో నేడు నిర్వహించే ట్రైబల్ డిక్లరేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గిరిజన శక్తి రాష్ట్ర కో–ఆర్డినేటర్ నందు నాయక్ పిలుపునిచ్చారు. శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో గిరిజనుల డిమాండ్స్‌పై అఖిలపక్షాల మద్దతుపై గిరిజన శక్తి ఆధ్వర్యంలో నేడు ఉస్మానియా యూనివర్సిటీ పీజీరెకడే ఆడిటోరియంలో ట్రైబల్ డిక్లరేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఓయూ, రాష్ట్ర కమిటీ నాయకుల ట్రైబల్ డిక్లరేషన్ కార్యక్రమానికి అన్ని రాజకీయ పార్టీల ముఖ్య నాయకులు, గిరిజన మేధావులు, ప్రొఫెసర్లు, ఉద్యోగులు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, పరిశోధక విద్యార్థులు, గిరిజన జాతి శ్రేయోభిలాషులు, గిరిజన శక్తి రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల నాయకులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.